**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.17.08.2018.**

# రోడ్డు భద్రతా నియమాలు తెలియజేసే పోస్టర్‌ను ఆవిష్కరించిన నగర పోలీస్ కమీషనర్

విజయవాడలో సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు భద్రత అలాగే ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కలిగిస్తూ ట్రాఫిక్‌కు అదే విధంగా వాహనాల రాకపోకలకు అంతరాయాలు ఏర్పడకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నగర పోలీసు శాఖ పలు చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, క్రమబద్దీకరణ మరియు అవగాహనకు సంబంధించి ప్రభుత్వ ఎస్ఆర్ఆర్ & సివిఆర్ కళాశాలకు చెందిన 35 మంది ఎన్ఎస్ఎస్-2, వాలంటీర్లు కలసి ట్రాఫిక్ వాలంటీర్లుగా ఏర్పడి గత మూడు నెలల కాలంగా విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే బెంజ్ సర్కిల్, ఎన్‌టిఆర్ సర్కిల్, నిర్మలా కాన్వెంట్ జంక్షన్, ఎం & ఎం తదితర ప్రాంతాలలో సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు ట్రాఫిక్ రద్దీ క్రమబద్దీకరణలో స్వచ్ఛందంగా పాల్గొని పోలీస్ శాఖకు సహకరించడం జరుగుతోంది.

ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల ఆవశ్యకత గురించి అవగాహన కల్పిస్తూ ముద్రించిన వాల్‌పోస్టర్ మరియు కరపత్రాలను విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి చేతుల మీదుగా ది.17.08.2018న ఆవిష్కరించడం జరిగింది.

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ.... విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రాంతాల వద్ద ట్రాఫిక్ జామ్‌లు జరుగకుండా ఎన్ఎస్ఎస్-2, విద్యార్థులు ట్రాఫిక్ వాలంటీర్లుగా ఏర్పడి స్వచ్ఛందంగా ట్రాఫిక్ పాల్గొని పోలీసులకు సహకరించి, ప్రజలకు సేవచేయడం ఆహ్వానించదగిన శుభ పరిణామమని అభినందించడం జరిగింది.

కార్యక్రమంలో విజయవాడ అదనపు పోలీస్ కమీషనర్ శ్రీ యోగానంద్ ఐపిఎస్, విజయవాడ ఎస్ఆర్ఆర్ & సివిఆర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ వెలగజోషి, ఎస్ఆర్ఆర్ & సివిఆర్ ఎన్ఎస్ఎస్ సమన్వయ అధికారి శ్రీ ఎం.హరిప్రసాద్, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు మరియు ఎన్ఎస్ఎస్-2, కోఆర్డినేటర్లు శ్రీ శ్రీనివాస్, శ్రీ సిహెచ్ కార్నేల్, పి.సురేష్ బాబు మరియు ఎన్ఎస్ఎస్-2 ట్రాఫిక్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

-- xx --